

"కృష్ణా" అనుకొన్నా ప సత్యం. చెయ్యవలసిన పనులన్నీ ముందరే వున్నాయి. ఆవగింజలో అరవవె వంతు పనులు ముగిసాయి. ఆడపిల్ల పెళ్ళా ? మజా కాలా?? నెత్తి మీద కూర్చున్న బా ్యత తలు చుకొన్న కొద్దీ సత్యం టెన్షన్ పెరుగసాగింది.

"కృష్ణా" మరొకసారి ు గవన్నామ స్మరణ చేసుకున్నాడు సత్యం. జరుగబోబోయే ప్రమాదాన్నించి అతన్ని ఆ భగవంతుడే కాపాడాలి!

అది "గ్రో-ఎన్-గ్రో" ఫైనాని ంగ్ కార్పొరేషన్ ఆఫీసు. ఈ కార్పొరేష న్ వాళ్ళు "వ్యాపారస్తులకి , చిన్న చిన్న ర్మాగారాలు పరిశ్రమలు స్థాపించే వాళ్ళకి" డ్డీకి అప్పులు యిస్తు వుంటాయి!

ఈ యజమానులదే "సే - ఎన్ - గ్రో" చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్"!

"గ్రో-ఎన్-గ్రో" "సేవ్-ఎ న్-గ్రో" ల ఏకైక యజమాని కమలనాథం. మల నాథం ఆ వూరు కడుపు చేత్తో పట్టు ని వచ్చేసరికి, అతని ఆస్తి రెండు లుంగీలు ఒక లాల్చీ.

ఇప్పుడు తని స్థిరాస్తే లక్షల్లో వుంటుందని అంటారు.

కమలనాథం నడిపే ఈ రెండు కంపెనీల వ్యవహారాలు చూసే ఆఫీసు మాత్రం ఒకటే. కపోతే, టాక్సుల కోసం పుస్తకాలన్ని విడివిడిగా వుంటాయి.

అ గే రెండు కంపెనీలకి కేష్ కౌంటరు కటే. కాకపోతే రశీదు పుస్తకాలు ...ఓచర్లు మాత్రం విడివిడిగా వున్నాయి.

స ్యం ఆ రెండు కంపెనీలకి ఏకైక కేషియరు. జీతం మాత్రం " ిట్ ఫండ్ కంపెనీ" పేరు మీద యిస్తువుంటారు.

లె ్క ప్రకారం ఆఫీసు యిదుగంటలకే మ ాసెయ్యాలి. కాని, కమల నాథం వచ్చి కేష్ చెక్ చేసుకొని స్ట్రాంగ్ రూమ్ లో పె ట్టి వరకు సత్యం కేష్ కౌంటర్ వదలటా నికి వీల్లేదు.

మ రొక పది నిమిషాలలో ఎదుర్కోబోయె ఉపద్రవం గురించి తె ిసి వుంటే, బహుశ సత్యం ఆఘమేఘాల మీద కేష్ యజమా నికి అప్ప చెప్పి వెళ్ళిపోయి వుండే వాడు. ాని విధి బలీయం కదా?

"...కేష్ టాలీ అయిందోయ్?" కుశల ప్రశ్నలు వేసుకుంటూ వచ్చేడు కమలనాథం.

"ఆయ్..."వినయంగా ఒకసారి సీట్లోంచి లేచి కూర్చుంటూ జవాబు చెప్పేడు సత్యం.

"బేలన్స్ ఎంత?" తనకు కావలసిన విషయం అడిగేడు కమలనాథం.

"లక్షా పంథొమ్మిది వేల నాలుగు వందల ఏభై రూపాయల అరవై అయిదు పైసలు" రిషీట్ స్క్రోలు, పేమెంట్స్ లిస్టింగ్, కాష్ టాలీ షీటు యజమానికి అందించాడు సత్యం.

కమలనాథం నిదానంగా అవి పరిశీలించసాగాడు.

"కృష్ణా" సత్యం అలసటగా వాచీ చూసుకొన్నాడు. టైము ఆరుగంటలు కావస్తోంది. పగలంతా రద్దీ ఎక్కువగా వుండటండో పని బాగా తొక్కి డిగా వుంది. దానికి తోడు గత నెలరోజులై చెల్లెలి పెళ్ళి పనులతో తీరిక లేని పని. విశ్రాంతిగా వుంది సత్యానికి.

పక్కన పెట్టిన నల్ల జిప్ బాగ్ తీసి చూసుకొన్నాడు. కాగితం వుందో లేదో చూసుకొన్నాడు సత్యం. పెళ్ళి బట్టలు కుట్టడానికి యిచ్చిన టైలర్ బిల్లు కాగితం వుందో లేదో చూసుకొన్నాడు మరొకసారి. ఆ రోజే బట్టలు

డెలివరీ తీసుకోవాలి. ఆతరువాత చెయ్యాపలసిన బజారు పని చాలా వుంది. ఏ పీ! యిక్కడి నుంచి బయట పడితే కదా?

"ఊ....అయితే మన ప్రయత్నిస్తున్న అప్పు దొరికిందోయ్?" కమలనాథం యధాలాపంగా అడిగినట్టు అడిగేడు, కూడికలు చూసుకొంటూ

ఆ కుశల ప్రశ్నలో "ఆ అప్పు కోసం మళ్ళీ నా దగ్గరకు రావుకదా?" అనే నిర్ధారణ కోసం అడగదలుచుకొన్న ప్రశ్న కూడా వుంది.

కమలనాథం మొసలి కన్నీళ్ళు కార్చాడు. తన దగ్గర అంత మొత్తంలేదన్నాడు. ఉంటే తప్పకుండా సర్దుబాటు చేసి వుండేవాడిని అనికూడా అన్నాడు. సత్యం ద్వారా వసూలు చేస్తున్న ఈ లక్షలన్ని ఎలా రొటేషన్‌లోకి పోయి తన చేతులు ఖాళీగా వుంటున్నాయొ వివరించబోయాడు.

ప్రయత్నించిన అప్పు ఇవ్వనన్నవాడు, దానికి సాకుగా ఎన్ని కారణాలు చెప్తే ఏం లాభం? సత్యం యింటిలో కార్యం ....సామభూతి వాక్యాలు వలన జరుగదు కదా?

చివరికి అప్పు ఎక్కడా దొరక, తను చిన్నప్పటి నుంచీ, కట్టుకొంటున్న ఇన్సూరెన్స్ పాలసీ వదులుకొని డబ్బు తెచ్చుకొన్నాడు సత్యం.

ఆ డబ్బు ఇవాళే చేతికందింది!

"ఆ డబ్బూ చేతికి అందడం....అదీ యివాళే అందడం తన అదృష్టమున కొన్నాడు" సత్యం!

కాని ఆ రోజు ఆ డబ్బు తన చేతికి రావటంతన దురదృష్టమని.. కాలం యివ్వబోయే తీర్పు తెలియదు కదా?

"ఆయ్... డబ్బు సమకూడిందండీ..." తెచ్చిపెట్టుకొన్న వినయంతో జవాబు చెప్పేడు సత్యం. జిప్ బాగ్ లోపలి అరలో వున్న ఏభై రూపాయల నోట్ల కట్టలు రెండూ తడిమి చూసుకొన్నాడు.

మొత్తం పది వేల రూపాయిలు అవి!.

బాగ్ జిప్ క్లోజ్ చేసి తన సీటు పక్కన వదిలంగా పెట్టాడు. హాల్లోకి ఎవరో వచ్చినట్టు వుంటే ఎంట్రెన్స్ తలుపు వైపు చూసాడు సత్యం.

వచ్చిన వాడు ఎవరో కుర్ర కస్టమరూ!

ఆ కుర్రాడు దిక్కులు చూసుకొంటూ జీన్ ఫేంటు జేబుల్లో చేతులు పెట్టుకొని విజిల్ వేసుకొంటూ తాపీగా వస్తున్నాడు.

ఆఫీసంతా నిశ్శబ్దంగా వుంది.

స్టాఫంతా ఎవరికి వారే ఆ రోజు పని పూర్తి చేసుకొని యిళ్ళకి బయలుదేరాలన్న హడావుడిలో వున్నారు.

హాల్లో కుర్ర కస్టమరు తప్ప యింకెవరూ లేరు.

ఆ కుర్రాడిని సత్యం తప్ప మరెవరూ గమనించలేదు.

విసుగు బైటకు కనిపించకుండా అదిమి పట్టి, రిసీట్ బుక్కు రెండూ తీసాడు సత్యం.

"దరిద్రుడు... ఆ వచ్చేదేదో కేష్ క్లోజ్ చెయ్యక ముందు రాకూడదూ?" మనసులోనే ఆ కుర్రాడిని తిట్టుకొన్నాడు సత్యం.

గట్టిగా అనుకొనేందుకు వీల్లేదు! టైము దాటి వచ్చినా, డబ్బు జమ చెయ్యటానికి వచ్చిన కస్టమర్‌ని డబ్బు తీసుకోకుండా వెనక్కి పంపించకూడదు! అలా పంపించేరని తెలిస్తే కమలనాథం కాలరుద్రుడే అవుతాడు.

డబ్బు వసూళ్ళ కోసమని ఎవరైనా అలా ఆలశ్యంగా వస్తే... టైమయిపోయిందని చెప్పెయ్యాలి. ఇదీ కమలనాథం గారి ఆజ్ఞ!

కమలనాథం వెరిఫికేషన్ పూర్తి కావస్తోంది.

ట్యూబ్ లైట్ల కాంతిలో ఆఫీసు దేదీప్యమానంగా వెలుగుతోంది.

"కేష్ క్లోజ్ చేసేసారా సార్!" ఆ కుర్రాడు వినయంగా అడిగాడు కౌంటర్‌కి ఆనుకొని నిలుచుని.

"మీకేం కావాలి సార్!" అంత వినమ్రంగానూ అడిగేడు సత్యం, తెచ్చిపెట్టు కొన్న సహనంతో.

"ఆ కేషంతా కావాలి సార్"! స్పష్టంగా ఒక్కొక్క మాట పలుకుతూ జవాబు చెప్పాడు జీన్ ఫేంటు కుర్రాడు.

షాక్ కొట్టిన వాడిలాగ తలెత్తి చూసాడు కమలనాథం.

కౌంటర్ మీద వున్న, ఆ ఆరడుగుల కుర్రాడి చేతిలో పిస్టల్ కనిపించింది.

ఒక్క క్షణం జరుగుతున్నదేమిటో సత్యానికి బోధ పడలేదు. రెప్పపాటు కాలంలోనే జరుగబోయేది గ్రహించిన కమలనాథం తత్తరపాటుగా లేచి నిలుచున్నాడు.

"కదలకండి! ఏ మాత్రం కదిలినా నిరాదక్షిణ్యంగా కాల్చి చంపడానికి మాకు ఏ మాత్రమూ సంకోచం లేదు" ఖచ్చితంగా చెప్పాడు ఆ కుర్రాడు.

ఎంట్రన్స్ డోర్ వైపు చూసాడు కమలనాథం.

అప్పటికే మరొక యిద్దరు దుండగులు లోపలికొచ్చి ప్రవేశ ద్వారం మూసివేసారు.

వాళ్ళిద్దరిలో ఒకడు చక చకా మొత్తం స్టాఫంతటినీ ఒక గదిలో చేర్చి తలుపు వేసేసాడు. ఆ గది గడియ వేసే ముందు అందులో ఫోను కాని, తప్పించుకొనే మార్గాలు కాని లేవని నిర్ధారణ చేసుకొన్నాడు.

రెండవ వాడు కౌంటర్ లోపలికి వచ్చాడు. అతని చేతిలో ఒక కాన్వాసు బాగ్ వుంది.

ఆరడుగుల కుర్రాడు కమలనాథాన్ని... సత్యాన్ని పిస్టల్‌తో కవర్ చేస్తూ నిలుచున్నాడు.

# పుక్కిట్లో సముద్రం

## శివరాజు కథ

"ఊ.. సేఫ్టీలోని కేషంతా దీన్లో పడె మ్!" లోపలికి వెళ్ళిన దుండగీడు సత్యా న్ని గద మాయించాడు.

సత్యం భయం భయంగా కమల ాధం వైపు చూసాడు. కమలనాభం కిక్కుర మ వలేదు.

"బాబ్బాబు... అప్పు యిప్పం ండి... చచ్చి మీ కడుపున పుడతాం..." ని ( తిమ లాడే వాళ్ళని రకరకాలుగా... వారి వస రాన్ని బట్టి... వడ్డీ రేటు మార్చు తూ ాండి ల్ చేసే ధైర్యం వుంది కమలనాభానికి కాని, యిలా" డబ్బు యిస్తావా ... చస్తావా? అని ఎవరైనా అడిగితే ఏ సంగతీ తేల్చి పే ధైర్యం లేదు అత నికి.

కమలనాభం ఆజ్ఞ లేకుండా ుచ్చే ధైర్యం సత్యానికి లేదు.

"ఏం? చెప్తా వుంటే బోధ ప టం లేదా? ఎందుకు అనవసరంగా చస్తార !" అ సహనంగా అరిచేడు పిస్టల్‌వాలా.

అయినా యిద్దరిలో చలనం లే ు.

మెరుపు వేగంతో యిద్దరినీ కా న్వాసు బాగ్‌తో మోదాడు దుండగీడు.

కుయ్యోమన్నాడు కమలనాభం.

"ఆ డబ్బు వాళ్ళకి పారెయ్య య్యా మగడా!" అని అరిచేడు.

చేసేది లేక సత్యం కేష్ బాక ) తెరిచి మొత్తం డబ్బంతా కేన్‌వాస్ బాగ్ ో పడేసాడు. దుండగుని దృష్టి సత్యం జి్ బాగ్ మీద పడింది.

"ఆ జిప్ బాగ్‌లో ఏముంది?" ంగగా జవాబు చెప్పాడు సత్యం, గుబుక్కు బాగ్ సంకలో తోసేసుకొంటూ.

సత్యం జవాబు చెప్పే పద్ధతి చూపి అనుమానపడ్డాడు కేన్‌లాస్ బాగ్‌వా . జబర్దస్తీగా జిప్ బాగ్ లాక్కుని చూసా ు.

రెండు ఏభై రూపాయల నోట్ల కట్టలు చూడగానే ఆ దుండగుని కళ్ళు మెరిసాయి.

పదివేలూ తీసుకొని కేన్‌వాస్ ాగ్‌లో పడేసుకొని జిప్ బాగ్ సత్యం మొహ మీదకి విసిరాడు.

ఘొల్లుమన్నాడు సత్యం.

ఉన్నవాడు వున్నట్టుగానే ఆ దుండగుని కాళ్ళమీద పడిపోయాడు.

## బాధ

త్రిస్టార్ హోటల్ క్యాషియర్‌గా పని చేస్తున్న యువతి మేనేజర్ వద్దకు వచ్చి "నా రాజీనామా స్వీకరించ"మనికోరింది.

"ఎందుకు?" అన్నాడు మేనేజర్.

"నా అందం తగ్గిపోయింది అందుకే" అని జవాబిచ్చింది యువతి.

"ఇన్నేళ్ళుగా లేనిది ఇప్పుడెలా తెలిసింది" అని సందేహం వ్యక్తం చేశాడు మే నేజర్.

"ఖాతాదారులు బిల్లు చెల్లించి డబ్బులు లెక్క పెట్టుకుంటున్నారు"తనబాధను తెలిపింది.

'బివి'

"బాబ్బాబు... ఆ డబ్బు తీసుకోకండి! అది నా చెల్లెలి పెళ్ళి కోసమని తెచ్చుకొన్న డబ్బు! ఉన్నది ఒక్కగానొక్క చెల్లెలు... ఎక్కడా అప్పు దొరక్కపోతే ఉన్న ఒక్క ఇన్సూరెన్సు పాలసీ వదులుకొని తెచ్చుకొన్న డబ్బు! ఈ డబ్బు లేకపోతే దానికింక పెళ్ళి చెయ్యలేను. అయ్యో! చచ్చి మీ కడుపున పుడతాను... దాని పెళ్ళి డబ్బు దోచుకోకండి బాబులూ... దోచుకోకండి..." గోలు గోలున ఏడుస్తూ బుర్ర నేలకేసి కొట్టుకొన్నాడు సత్యం.

కాళ్ళ మీద పడ్డ సత్యాన్ని విసురుగా తన్నిన దుండగుడు, సత్యం గోడు విన్నాడు, సత్యం గోడు విన్నాడు. "నన్ని చంపేసి ఆ డబ్బు చెల్లికి పంపెయ్యమన్నాడు " సత్యం ఏడుస్తూ.

దుండగీడులోని మూలో మిగిలిన మానవత్యం కదిలినట్టుంది.

సత్యం యింకా ధారాపాతంగా ఏడుస్తూనే వున్నాడు. తలబాదుకొంటూనే వున్నాడు.

దుండగుడు... ఆరడుగుల పిస్టల్‌వాలా, కళ్ళతోటే ఏదో మాట్లాడుకొన్నారు . పిస్టల్‌వాలా ఏదో సైగ చేసాడు.

దుండగుడు కేన్వాస్ బాగ్ తెరిచాడు పంచిలోపలికి వున్నాయి. నోట్లకట్టలు. అందులోంచి ఒక వంద రూపాయిలనోట్లకట్ట తీసి సత్యం చేతికి అందించాడు అతను.

"ఆడపిల్ల పెళ్ళి కోసం సంపాదించుకొన్న కష్టార్జితం మాకొద్దు... విష్ విష్ హర్ ఏ హాపీ మారీడ్ లైఫ్" దుండగుడు శుభాకాంక్షలుచెప్పాడు.

సత్యం అతని కాళ్ళ మీద మరొకసారి వాలిపోయి కన్నీళ్ళతో పాదాభిషేకం చేసాడు.

"క్విక్... స్ట్రాంగ్ రూమ్ తాళాలు ఎక్కడ?" కమలనాభాన్ని గర్జిస్తూ అడిగా డు దుండగుడు.

కమలనాభం ఒణికి పోయాడు.

కాని వాళ్ళకి ఎదురుచెప్పే సాహసం లేక తాళాల గుత్తి అతనికి యిచ్చాడు.

అతను తాళం చెవులు తీసుకోలేదు.

కమలనాభాన్ని బెదిరిస్తూ, అతని చేతే స్ట్రాంగ్ రూమ్ తీయించి అందులో వున్న నాలుగయిదు రోజుల వసూళ్ళు స్వంతం చేసుకొన్నారు.

తరువాత వాళ్ళు ముగ్గురూ తీసుకోవలసిన జాగ్రత్తలన్నీ తీసుకొని... చెయ్య వలసిన హెచ్చరికలు అన్నీ చేసి... దోచుకొన్న డబ్బుతో వుడాయించారు.

ఆ తరువాత అరగంటకి కోలాహలం మొదలయ్యింది.

పోలీసులు... కుక్కలు... ఇన్వెస్టిగేషన్లు మొదలయ్యాయి. ఆ దొంగలతో ఏమైనా లావాదేవీలున్నాయేమోనని మొదట సత్యాన్ని అనుమానించారు.

"నేనే పాపమూఎరగను మొర్రో"మన్నాడు సత్యం.

నాలుగయిదు గంటల ఇంటరాగేషన్ తర్వాత సత్యం అమాయకుడనే నిర్ధారణకు వచ్చారు పోలీసులు.

అయినా పోలీస్ స్టేషన్లో చెప్పకుండా వూరు దాటి వెళ్ళవద్దని ఆంక్ష పెట్టా రు.

దొంగలు అన్ని జాగ్రత్తలూ పడతారని తెలిసినా, వందరూపాయిల నోట్ల కట్ట మీద కూడా వేలి ముద్రల కోసం ప్రయత్నించారు పోలీసులు.

ఆ పరీక్ష తర్వాత దాన్ని ఆఫీసు కేష్‌లో జమ చెయ్యమన్నాడు కమలనాభం.

లబోదిబోమన్నాడు సత్యం.

"నన చెల్లెలు పెళ్ళి కోసం తెచ్చుకొన్నానని విన్నవించుకుంటే" ఆ దొంగలు దయ తలచి వదిలేసారని మొరపెట్టుకొ

న్నాడు. ఆ సంగతి కమలనాథం కూడా చూసా రవి చెప్పుకొన్నాడు.

కమలనాథం 'ససేమిరా' అన్నాడు.

అసలు ఆఫీసు అవర్స్‌లో... కేష్ కౌంటర్లో స్వంతడబ్బువుంచటం సత్యం చేసిన అపరాధం అన్నాడు!

అదీ కాక సత్యం డబ్బు... రెండు యాభై రూపాయల నోట్ల కట్టలూ ఆ దొంగ వెధవలు ఎత్తుకుపోయేరన్నాడు. ఆ దొంగలు వెనక్కి తిరిగి యిచ్చినది... ఆఫీసు కేష్‌లో ని వంద రూపాయిల నోట్ల కట్ట కాబట్టి... ఆ పది వేల రూపాయలూ నావే అని వాదించాడు.

అక్కడితో ఆగక, దోపిడీ... కొత్తు తన సమక్షంలోజరిగినప్పటికీ... యింతటి అశుభానికి కారణం సత్యం లాంటి దరిద్ర గొట్టు మొహం ఆ కేషియర్ సీట్లో వుండటమేనన్నాడు.

అసమర్థుడైన కేషియర్ కాబట్టే దొంగలని ఎదిరించలేకపోయాడు అన్నాడు. ఆ కారణంగా అసలు సత్యం వుద్యోగం తీ సెయ్యొచ్చు అన్నాడు.

అయినా తను దయదలచి సత్యాన్ని రెండు నెలలు సస్పెండ్ చేస్తున్నానన్నాడు.

రెండు నెలల తర్వాత సత్యాన్ని మళ్ళీ కనిపించమన్నాడు, కమలనాథం.


కమలనాథం తత్వం, సత్యానికి తెలిసినప్పటికీ అతనిలోని దుర్మార్గుడు పూర్తి రూపం యిప్పుడే చూపినట్టయింది సత్యానికి.

సత్యం కమలనాథం కాళ్ళు పట్టుకొని గగ్గోలు పెట్టేడు. తన పెళ్ళాం పిల్లల నోట్ల మట్టి కొట్టవద్దని మొరపెట్టుకున్నాడు. తన చెల్లెలు పెళ్ళి ఆగిపోతుందన్నాడు.

మొగాడు వెక్కి వెక్కి ఏడవటమంటే ఏమిటో సత్యాన్ని చూస్తే ఆ క్షణంలో తెలుస్తుంది.

మొగాడయ్యేది... ఆడది అయ్యేది విప్పి పోయే స్థితి ఆవరించినపుడు మనిషి వివశంలో తను వుండడు.

ఊళ్ళోని మూడు ప్రముఖ దిన పత్రికలూ ఈ వార్తని యధాతధంగా ప్రచురించాయి. అందులో ఒక దిన పత్రి యితే "దొంగలే నయం!" అని బాక్సుయిజమ్‌గా




"డాక్టర్, నాకు జబ్బు చేసినట్టుంది. ఇంతకూ నాకు కలిగిన వ్యాధి ఏమిటి?"

"నీ ఆరోగ్యం బాగానే ఉందమ్మా. కానీ ప్రక్కనే కళ్ళడాక్టరు ఉన్నారు ఒకమారు చూపించుకోండి. నేను లాయర్ను!"

'బివి'

మొదటి పేజీలోనే ప్రచురించింది.

"చెల్లెలి పెళ్ళి అని మొర పెట్టుకొంటే దొంగలయినా మనసు కరిగి జాలి చూపించారు కాని సత్యం పని చేసే కంపెనీ యజమానులకు ఆ మాత్రం మానవత్వం కూడా లేక పోయిందని" రాజధాని నుంచి వచ్చే ఒక దిన పత్రిక దుయ్య బట్టింది.

ఎవరి కోసమూ ఆగని కాలం యధా ప్రకారమే నడుస్తోంది.

"తప్పు సత్యానిదని... అతని అసమర్థత వలన దొంగలు సొమ్ము ఎత్తుకు పోయారు" అని రిపోర్టు యివ్వటం వలన కమలనాథానికి ఇన్స్యూరెన్సు సొమ్ము అందే అవకాశం కనిపిస్తోంది.

సత్యం యింటి వద్దనే దిగులుగా కూర్చొని వుంటున్నాడు. పెళ్ళి పనులెక్కడి వక్కడ ఆగి పోయాయి. అయిదు వందలు రూపాయిలు అడ్వాన్సు కడితేకాని సత్రం పెళ్ళి నాటికి రిజర్వు చెయ్యమన్నారు వాళ్ళు.

సత్యానికి జరిగిన అన్యాయం గురించి పేపర్లు దుయ్యబట్టిన పది రోజులకి సత్యానికి ఒక రిజిష్టర్డు కవరు వచ్చింది.

కవరుపైన కాని... కవరులోపలకాని... అది పంపిన వారి పేరు... చిరునామా... వంటి వివరాలు లేవు.

ఆ కవరులో పది వేలు రూపాయిలకు ఒక డిమాండ్ డ్రాఫ్ట్ వుంది.

పది వేల రూపాయలు! సరిగ్గా దొంగలు పట్టుకుని పోయి... తిరిగి యివ్వడానికి ప్రయత్నించిన సొమ్ము! సరిగ్గా పది వేల రూపాయలు!!

ఆ సొమ్ము ఎవరు పంపి వుంటారో రెప్పపాటు కాలంలో అర్థం చేసుకొన్నాడు సత్యం! "ఇంకెవరు! ఆ దయగల దొంగలే అయి వుంటారు. ఇంకెవరికి పట్టింది నా గోడు? యిల్లు గడవటం సంగతి దేముడెరుగును... చెల్లెలి పెళ్ళి ఖాయంగా అయిపోతుంది ఈ డబ్బుతో! పేపర్లలో వార్తలు చదివి మనసు కరిగి... పెళ్ళి నిర్విఘ్నంగా జరగటం కోసమే పంపి వుంటారు ఆ మహానుభావులు..." ఆలోచిస్తున్న కొద్దీ మనసు గల ఆదొంగల పట్ల సత్యం మనసు కృతజ్ఞతతోనిండిపోసాగింది.

ఉన్నట్టుండి వులిక్కి పడ్డాడు సత్యం! అతని ఆలోచనా సరళి మారింది.

"అవునూ! ఈ డ్రాఫ్ట్ కేష్ చేసుకొంటే పోలీసు వారికి అనుమానం రాదూ? వాళ్ళకూ నీకూఏమిటి సంబంధం అని అడగరూ? వేధించరూ?"

"వాళ్ళు మనుషులు! మానవత్వం వున్న మనుషులు!!" అని చెప్తే నమ్ముతారా?

"ఏం దారి భగవంతుడా?"

సత్యం సతమతమవసాగాడు.

"విపరీతమైన దాహం వేస్తోంది. గొంతుక గొటార్చుకు పోతుంది. దగ్గరలోసముద్రం వుంది. దగ్గర్లో సముద్రం మాత్రమే వుంది. దోసిలితో నీళ్ళు తీసి గొంతులో పోసుకుంటే ఏముంది? వుక్కిట్లో నీరు వుప్పు కషాయం! నీరు గొంతు దిగదు! వుక్కిలించి వుమ్మేస్తే దాహం తీరదు..."

"కృష్ణా" తల పట్టుకు కూర్చున్నాడు సత్యం.

అలా మూడు నిమిషాల సేపు కూర్చునే వుండి పోయాడు చివరకు ఏం చెయ్యాలో నిర్ణయించుకొన్నాడు.

ఉన్నట్టుండి దిగ్గున లేచాడు సత్యం!

"ఓయ్! నేనలా సత్రం రిజర్వు చెయ్యడానికి వెడుతున్నా కాని... తలుపేసుకో!" ఒంకీన వున్న లాల్చీ వేసుకొంటూ పెళ్ళాన్ని కేక లేసాడు సత్యం. ○